# చింత తోపు

పైరుగాలి చల్లగా వీస్తోంది. ఐదు గంటలు కావస్తున్నట్లుంది. పశువులు ఇండ్లకి తిరిగి వెడుతున్నాయి. పాటలు పాడుకుంటూ పోతున్నారు చిన్నపిల్లలు. ఆ దుమ్ము, ఆ నీరెండ శోభ, ఆ పల్లెకు వింత సోయగాన్ని ప్రసాదిస్తున్నాయి. ఒంటరిగా నడుస్తున్నాను. ఆ పల్లెకి వచ్చి రెండు రోజులయింది. వెంకట్రావు చిన్ననాటి స్నేహితుడు. చూసి పోదామని వస్తే వాడికి ఆరు మైళ్ళ దూరంలో వున్న పట్నంలో అర్జెంటు పనివుండి వెళ్ళాడు.

ఆరోజు సాయంత్రం నా కేమీ తోచక నా స్నేహితుడి పాలేరు రంగణ్ణి వెంటబెట్టుకుని, పొలాలు దాటి చింతచెట్లు వున్న రోడ్డుపై నడిచాను. చెట్ల క్రింద చింతకాయలు ఏరుకుంటూ ఇద్దరు పిల్లలు మాట్లాడుకుంటున్నారు. 'రాత్రిపూట అయితే అవి మనుష్యులను కొరుక్కుతింటాయిట.' ఒకడు రెండవవాడికి వర్ణించి చెప్పుతున్నాడు. వాళ్ళ అమాయ

---

ద్వితీయ బహుమతి రూ. 25

అబ్బూరి విశ్వేశ్వరరావు
రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీ,
కాజీపేట పోస్టు, వరంగల్ జిల్లా.

---

'విశాలా!' అరిచాడు విశ్వనాథం. విశాల ఆపుజేసింది.

'నువ్వు నన్ను మోసం జేశావు. ఎవరికో మనసిచ్చి నన్ను పెళ్ళి చేసుకున్నావు. నిన్ను ... నిన్ను ఏం చేసినా పాపంలేదు...' మాటలు రావడం లేదతనికి.

ఆమె మాట్లాడలేదు. మనస్తత్వ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన అతని అభిప్రాయ వైపరీత్యానికి లోలోపల నవ్వుకుని,

'మీరు నన్ను పూర్తిగా చెప్పనివ్వడంలేదు. జీవితంలో ప్రేమ గొడవలూ, ప్రియుల గొడవలూ తప్ప మరి దేనికీ ప్రాముఖ్యం లేదా? డియర్ డాక్టర్! నన్ను తన ప్రాణంకంటె అధికంగా అభిమానించి, అనురాగం అందించిన ఆయన మరెవ్వరో కాదు – మా తాతయ్య. ఆయన యిప్పుడు లేరు. కారు యాక్సిడెంట్‌లో పోయారు'

□□□

కత్వానికి ఏం చెయ్యాలో తెలియక గట్టిగానే నవ్వేశాను. పిల్లలిద్దరూ బిత్తరపోయారు. ప్రక్కనే అడుగుల చప్పుడు విన్పించింది. తల ఎత్తగానే, ఒక యువకుడు, పాతికేళ్ళు వుంటాయేమో; నున్నని గడ్డంతో, తెల్లని డ్రెస్సుతో నా వంక చూచి చిరునవ్వు నవ్వాడు. ఎవరో తెలియకపోయినా బాగుండదని నవ్వేను.

"ఎందుకంత గట్టిగా నవ్వుతున్నారు?"

"వాళ్ళ అమాయకత్వానికి."

అతను తిరిగి చిరునవ్వు నవ్వేడు. అందులో 'వాళ్ళ అమాయకత్వం కాదు, నీ మూర్ఖత్వం" అని ఎత్తి పొడిచినట్లనిపించింది.

"అయితే నా అనుభవం ఒకటి వినండి." తాపీగా మొదలు పెట్టాడు. నేను శ్రోతగా మిగిలి ఊకొడ్తున్నాను.

"మిత్రుడి వివాహం తాంద్రపత్రలో. ఆ పత్ర ఏమిటో నాకు తెలియదు. శుభలేఖలో 'దారి' అని నా కోసం అన్నట్లుగా రాశారు. అదికాక నా మిత్రుడు స్వయంగా దారి అంతా తెల్పుతూ, రమ్మని వుత్తరం కూడా రాశాడు. సరే, ఇక తప్పక మధ్యాహ్నం రెండు గంటలకి రేడియో, ఫ్లాస్కులో కాఫీ తీసుకుని కారులో సర్దిబయలుదేరాను. కొంత దూరం వచ్చేసరికి, రోడ్డుకు సమీపంగా, ఒక భార్యా, భర్త, ఒక కుర్రవాడు కనిపించారు."

అతడు కథ చెప్పడం ఆపాడు. అప్పటికి చాలా దూరం నడచి చెరువు గట్టుమీదికి చేరుకున్నాం. అతడు కర్చీఫ్ తీసి, పరిచి దానిమీద కూర్చున్నాడు. 'కూర్చోండి.' క్రింద కూలబడ్డాను, మళ్ళీ మొదలు పెట్టాడు...

"ఆ కుర్రవాణ్ణి భర్త ఎత్తుకుని వున్నాడు. వాళ్లు కారును చెయ్యెత్తి ఆపారు. గబగబా అతడు కారును చుట్టి నా దగ్గిరకి వచ్చి అన్నాడు: "బాబూ! మీకు పుణ్యం వుంటుంది. మమ్మల్ని నాగపూడి అస్పత్రి దగ్గిర విడవండి. కుర్రవాడికి ఒళ్లు కాలే జ్వరం. మూసిన కన్ను తెరవడం లేదు. మీకు పుణ్యం వుంటుంది." బ్యాక్ డోరు తెరిచాను. వారు ముగ్గరూ లోపల సర్దుకున్నారు. తలుపు వేసి, లాక్ చేశాను. "బాబులు చల్లగ వుండాల" ఆమె



అంది. నవ్వుతున్నాను. వాళ్లు ఏదో మాట్లాడు కుంటున్నారు. కారు స్పీడు హెచ్చించాను. పావు గంటలో నాగపూడి చేరాము.

నాగపూడి ఆస్పత్రి లోనికి డైరెక్ట్‌గా కారు పోనిచ్చాను. 'దిగండి' అని వెనకకి తిరిగాను. నా కళ్ళు నేనే నమ్మలేకపోయాను. ఇది కలా! నిజమా? నాకు పిచ్చెత్తి పోయింది!'

అతడు కథ ఆపాడు. ఆ ఉత్కంఠతో ఆతని చేతులుకుదుపుతూ ఆత్రుతతో అడిగాను. అంతకంటే అరిచానంటే బాగుంటుందేమో! 'ఏమి కనిపించింది మీకు?'

'బ్యాక్ సీటులో వాళ్ళెవరూ లేరు.' అతి తాపీగా సమాధానం ఇచ్చాడతను. 'తరువాత అక్కడ వాళ్ళు చెప్పారు. అక్కడొక లారీ డ్రైవరు ఉండేవాడని, ఒకనాడు భార్యాపిల్లలను ఆస్పత్రికి తీసుకెళ్తూ దారిలో లారీ ప్రమాదానికి గురియై అందరూ మరణించారనీనూ'. 'ఇప్పుడు ఏమంటారు మీరు?' అన్నట్లుగా చూశాడతను.

బాగా చీకటిపడిపోయింది. తిరిగి వచ్చేస్తున్నాం చెరువుగట్టుమీద. ఒక ప్రక్కలోతైన చెరువు, రెండవ ప్రక్క జమీందారుగారి ఇరవై అడుగుల యెత్తైన, నునుపైన ప్రహరీ గోడ. ఆ అజ్ఞాత వ్యక్తి ఇంకా ఏవో కథలు చెబుతున్నాడు. ఉన్నట్టుండి ఆతని మాటలు ఆగిపోయినాయి. తల త్రిప్పేసరికి చుట్టూరా ఎవరూ లేరు. అతడు ఎక్కడికి పోయాడు? ఎటు వెళ్ళాలన్నా దారిలేదే ముందు వెనకలకితప్ప? వెనకాల రంగడు వస్తున్నాడు. ఇంతవరకు నాతో గడిపింది — నరాలు బిగునుకుపోయినాయి. రంగడు దగ్గరకు వచ్చి ప్రశ్నించాడు.

"మీలో మీరు చేతులు త్రిప్పుతున్నారేవిటి బాబూ?"

ఇప్పటివరకు నా ప్రక్కన నడిచిన వ్యక్తి ఏడి రంగడూ?" నేను బిత్తరపోతూ అడిగాను.

ఆశ్చర్యపోయాడు రంగడు. "మీరు ఒంటరిగా చెరువుగట్టు కెళ్ళడం, మీలోమీరు చేతులు త్రిప్పుకోడం, అన్నీ నేను, నా స్నేహితుడు వీరాసామీ చూస్తూనేఉన్నాం."

"వీరాసామి ఎవరూ?" ప్రశ్నించాను.

"ఇడుగో" వెనక్కి తిరిగిన రంగడు కొయ్యబారి పోయాడు. కనుచూపు మేరలో మేమిద్దరమే.

ఒక గంట తరువాత తెలిసింది. పొరుగూరు వెళ్ళిన రంగడి స్నేహితుడు వీరాసామి వురిపోసుకుని చనిపోయి అప్పటికే పదిహేను రోజులయిందని.

□□□